


2లో

## విద్యార్ధుల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసినదే 'స్వీకారం'

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 18 ఆదివారం సంపుటి : 28 సంచిక : 198

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

### - రూ. 40 లక్షల సొమ్ము రికవరీ



అగ్ని న్యూస్, ఒంగోలు (ఆగష్టు 17): ఇంటి తాళాలు పగులకొట్టి ఛోరీకి పాల్పడిన అంతరాష్ట్ర దొంగను జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్, శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కేసు వివరాలను తెలుపుతూ స్వాధీనం చేసుకున్న చోరీసొత్తు విలువ సుమారు రూ 40,00,000 అని తెలిపారు. ఒంగోలు పట్టణంలోని కమ్మ పాలెం నందు గల కాకతీయ నగర్ చెందిన గుమ్మడి నాగార్జున రావు, ఈనెల 9వ తేదీ రాత్రి ఒంగోలు పట్టణంలోని బచ్చల బాలయ్య కళ్యాణమండపంలో వివాహానికి తన కుటుంబ సభ్యులతో హాజరై, తిరిగి 10వ తేదీ ఇంటికి వచ్చి చూడగా దొంగలు పడ్డారు అని గ్రహించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముద్దాయి ఆ ఇంటి తలుపులు పగలగొట్టి, ఆ ఇంటిలోని బీరువా మరియు కప్ బోర్డ్ లలో వున్న సుమారు 50 సవర్ల వివిధ రకాల బంగారు ఆభరణములు, రూ. 1,80,000 నగదు, హీరో మోటార్ సైకిల్ దొంగలించుకుని పోయినట్లు గుర్తించారు. దొంగలించిన మొత్తం సొమ్ము విలువ సుమారు 40 లక్షల రూపాయలు అని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు లోరాజమండ్రి సమీపంలోని రావులపాలెం కు చెందిన పలివెల ప్రభు కుమార్ ను ఒంగోలు పోలీసులు అరెస్టు చేశారు. ముద్దాయి పై కేసుతో పాటు రాజమండ్రి 3 టౌన్ పోలీస్ స్టేషన్, రాజానగరం పోలీస్ స్టేషన్, రాజమండ్రి 1 టౌన్ పోలీస్ స్టేషన్, తాడేపల్లి జిఆర్పీ పోలీస్ స్టేషన్,

2లో

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన బాధిత కుటుంబానికి 5లక్షల రూపాయల చెక్కు అందచేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు17): పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పలువురు విద్యుత్ బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. బెస్తవారిపేట గ్రామానికి చెందిన కాలువ మణికంఠ గత సంవత్సరం సెప్టెంబర్ 22 వ తేదీన ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మరణించారు. ఈ విషయం పై గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో

2లో

# వ్యవస్థలను నిర్వీర్యం చేయటం రాజకీయమా?..




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్టు17): అధికారులను భయభ్రాంతులను గురి చేస్తూ మార్కాపురంలో మీటింగులు పెడుతూ చిరుద్యోగులపై ప్రతాపం చూపడం వ్యవస్థలను నిర్వీర్యం చేయటం రాజకీయమా అంటూ ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో శనివారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన రెండు నెలలుగా నియోజకవర్గంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. వైయస్ఆర్సీపీ కార్యకర్తలపై దాడులు చేయడం తిరిగి వారి పైననే రౌడీషీట్లు ఓపెన్ చేయడం ఈ నియోజకవర్గంలోని కనిపిస్తుందన్నారు. ఎవరైనా నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని అలా కాక ప్రతి పనిలో ఆర్థిక మూలాలు వెతుకుతూ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న పర్మినెంట్ ఉద్యోగులైన క్షేత్ర సహాయకులు, డీలర్లు, చివరకు దళితులైన పాఠశాలలో వంటలు చేసుకునే వారిపై సైతం తెదేపా నాయకులు తమ ప్రతాపం చూపుతున్నారన్నారు. గత కొద్ది రోజుల క్రితం దోర్నాల హైవే పనులను వారం రోజులు పాటు నిలిపివేసి తిరిగి పనులను ప్రారంభించడానికి దోర్నాల లాడ్జిలో సమావేశం ఎవరు నిర్వహించారు నియోజకవర్గ ప్రజలందరికీ విధితమే అన్నారు. తాను బాధ్యతలు నిర్వహించిన ఆరు నెలల కాలంలో సుమారు 48 బోర్లను ఏర్పాటు చేసి ఉన్నానని నియోజకవర్గ సౌలభ్యం కోసం నీటి ఎద్దడి అధికంగా ఉన్న 110చోట్ల ప్రతిపాదన పంపితే దానిని అడ్డుకున్న ఘనత వారికి మాత్రమే దక్కిందన్నారు. ఎవరైనా నియోజవర్గ అభివృద్ధికి పాటుపడితే తాము సహకరిస్తామని అలా కాక ప్రతి పనిని అడ్డుకుంటే నియోజకవర్గ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. నియోజక వర్గంలో గతంలో ట్యాంకర్ల బిల్లు లు పెండింగ్ లో ఉన్నాయని గతంలో ఉన్న తోలకం దారులను కాదని నూతన వ్యక్తులకు లెటర్లు ఇవ్వడం రికార్డు పరంగా గతంలో ఉన్న వారు ఉంటే నూతనంగా వారికి ఇవ్వడం

7లో

## జడ్పీటీసీ వెన్నా ఇందిరాకు పితృ వియోగం



2లో

అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్టు17): జడ్పీటీసీ వెన్నా ఇందిరా తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గాయం వెంకట రామిరెడ్డి ( 89) అనారోగ్యానికి గురై శనివారం ఒంగోలు లోని కిమ్స్ హాస్పిటల్ నందు మృతి చెందారు. ఈయన మండలంలోని పలు ప్రాంతాల్లో జిల్లా పరిషత్తు పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు గా బాధ్యతలను నిర్వర్తించారు.

## విద్యార్థుల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసినదే 'స్వీకారం'

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్టు 17): సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుచున్న విద్యార్థుల అభ్యున్నతి కోసం "స్వీకారం" పేరుతో ఒక బృహత్తరకార్యక్రమాన్ని రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆమె జిల్లాలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమం అమలులో భాగంగా సంబంధిత శాఖల అధికారులు, వివిధ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేద వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుచున్నదని, సామాజిక బాధ్యతతో కార్పొరేట్ సంస్థలు కూడా తమ వంతు సహకారం అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా లోని సాంఘిక సంక్షేమ వసతి గృహములలో చదువుచున్న విద్యార్థుల అభ్యున్నతి కోసం "స్వీకారం" పేరుతో ఒక బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు సాంఘీక సంక్షేమ హాస్టళ్లను దత్తత తీసుకోవాలని ఈ సందర్భంగా కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను కోరారు. మంచి వాతావరణంలో అణగారిన వర్గాల పిల్లలకు సంక్షేమ వసతి గృహములలో మెరుగైన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వీకారం కార్యక్రమం ద్వారా ఎవరైనా ఏదైనా సాంఘిక సంక్షేమ వసతి గృహములను దత్తత తీసుకొని విద్యార్థులకు అవసరమైన కిటికీలకు మెష్లు బిగించడం, మరుగుదొడ్లు మరియు బాత్‌రూం మరమ్మతులు, తాగునీటి కోసం ఆర్.ఓ.ప్లాంట్ను బిగించడం, భూగర్భ జలాల వినియోగానికి మోటార్లు బిగించడం, ఫ్లోరింగ్, సీలింగ్ ఫ్యాన్ల సరఫరా, లైటింగ్ సౌకర్యాలు మెరుగు పరచడం, సాంఘిక సంక్షేమ వసతి గృహములలో పచ్చదనం పెంపొందించడం, విద్యార్థులకుస్టడీ మెటీరియల్ సరఫరా రన్నింగ్ వాటర్ కనెక్షన్ మొదలైన ప్రాధమిక సౌకర్యాలను అందించవచ్చునని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం భవిష్యత్తు తరం ప్రభావితం అవుతుంది అని, నైతికత పెరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని 41 ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని, సామాజిక బాధ్యతతో కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చి సాంఘీక సంక్షేమ హాస్టళ్లను దత్తత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మా నాయక్, మైన్స్ డీడీ జగన్నాధ రావు, జిల్లా బి.సి. వెల్ఫేర్ అధికారి అంజన, జిల్లాలోని వివిధ గ్రానైట్ పరిశ్రమల యజమానులు, ప్రతినిధులు, హెచ్చరీస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన బాధిత కుటుంబానికి 5లక్షల రూపాయల చెక్కు అందచేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

మాట్లాడి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు చేశారు. సంబంధిత చెక్కును బాధితుడి సతీమణి వసుందరకు ఎమ్మెల్యే అందచేశారు. అదే విధంగా అర్ధవీడు గ్రామంలోవిద్యుత్ షాక్ కు గురై యండాల రంగస్వామి కి చెందిన 2గేదెలు మృతి చెందగా వారికీ అరవై ఐదు వేల రూపాయల చెక్కును, కాకర్ల గ్రామానికి చెందిన మహబూబ్ పీరాకు చెందిన 13 గొర్రెలు విద్యుత్ షాక్ తో మృతి చెందగా వారికీ లక్ష ముప్పై వేల రూపాయల చెక్కును, మరియు అర్ధవీడు మండలం చింతమల్లెలపాడు గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై బోగెం లింగయ్యకు చెందిన ఒక గేదె మరణించగా వారికీ నలభై వేల రూపాయల చెక్కును వారికీ అందచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఏ కష్టం వచ్చిన అండగా నిలుస్తారని, ప్రజా శ్రేయస్సు, సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని చేసిన మేలును ప్రతీ ఒక్కరూ గుర్తుంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వరరావు,ఇతర అధికారులు, బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

మొదటి పేజి తరువాయి

విజయవాడ దగ్గరలోని తిరువూరు పోలీస్ స్టేషన్, హైదరాబాద్ లోని యల్బీ నగర్ పోలీస్ స్టేషన్, నాచారం పోలీస్ స్టేషన్, దువ్వాడ పోలీస్ స్టేషన్, వైజాగ్ లోని ఎంవీపీ కాలనీ పోలీస్ స్టేషన్, నర్సీపట్నం లోని కోటగట్ల పోలీస్ స్టేషన్, అమలాపురం పోలీస్ స్టేషన్, ఏలూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్, రాజోలు పోలీస్ స్టేషన్ లలో సుమారుగా 25 కేసులు ఉన్నాయని ఎస్పీ దామోదర్ తెలిపారు.కేసు చేధించడానికి బృందాలను ఏర్పాటు చేశామని, పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానంతో 16వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు ఒంగోలు పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గల శ్రీ వెంకటేశ్వర లాడ్జి నందు అంతరాష్ట్ర దొంగ పలివెల ప్రభు కుమార్ అరెస్టు చేసి పైన పేర్కొన్న విధంగా చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.తక్కువ సమయంలోనే దొంగతనం చేసిన ముద్దాయిని అరెస్ట్ చేసి బంగారము మరియు నగదును రికవరీ చేసి తమలో తిరిగి ఆనందాన్ని నింపినందుకు ఆ వ్యక్తి మరియు వారి కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ప్రజలు వేరే ఊళ్ళె వెళ్లే సందర్భంలో వారి బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని, తమతోపాటే తీసుకెళ్లాలని, ఇంట్లోని విలువైన బంగారు నగలు, నగదును బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమమని ఎస్పీ సూచించారు. ఇళ్లల్లో దొంగతనాల నియంత్రణకు పోలీసు పరంగా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. వీధుల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 ద్వారా తెలపాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకుసహకరిస్తే దొంగతనాలు జరుగకుండా నివారించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.కేసును ఛేదించడంలో కృషి చేసిన పై సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్‌దామోదర్ అభినందించి ప్రశంసా పత్రాలు,నగదు రివార్డ్ లు అందచేసినారు.

## జడ్పీటీసీ వెన్నా ఇందిరాకు పితృ వియోగం

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్టు17): జడ్పీటీసీ వెన్నా ఇందిరా తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గాయం వెంకట రామిరెడ్డి ( 89) అనారోగ్యానికి గురై శనివారం ఒంగోలు లోని కిమ్స్ హాస్పిటల్ నందు మృతి చెందారు. ఈయన మండలంలోని పలు ప్రాంతాల్లో జిల్లా పరిషత్తు పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు గా బాధ్యతలను నిర్వర్తించారు.

## పాఠశాల కమిటీ ఛైర్మన్ పదవి వైకాపా కైవశం



### - ఛైర్మన్ గా జెడ్డా చిన్న గాలయ్య ఏకగ్రీవ ఎన్నిక

అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఆగష్టు 17) : మండలంలోని బి. చెర్లోపల్లి డిపెప్ పాఠశాల కమిటీ ఛైర్మన్ పదవిని వైకాపా కైవసం చేసుకుంది. హాజరైన సభ్యులందరూ వైకాపాకు జై కొట్టడంతో సునాయాసంగా ఛైర్మన్ పదవి చేపట్టడం జరిగింది. ఛైర్మన్ గా జెడ్డా చిన్న గాలయ్య, వైస్ ఛైర్మన్ గా జెడ్డా ఎలిజిబెత్ రాణి, మరో నలుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూదేకుల సిద్ధమ్మ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్న శంకర్ నాయక్ పర్యవేక్షణలో శనివారం జరిగిన ఎన్నిక ఏకగ్రీవం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏఎస్ఐ మంత్రుల నాయక్ సిబ్బందితో శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఎన్నిక కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బిరుదులనరవ పాఠశాల విద్యా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం




అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు17): మండలంలోని బిరుదులనరవ ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా మూడమంచు కొండ గురవయ్య, కొర్రపోలు మార్తమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అధికారులు తెలిపారు.ఎన్నిక ఏకగ్రీవం కావడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.



## హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసిన శాసనాల

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 17): హైదారాబాద్ నగర (హైడ్రా) కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఏవి రంగనాథ్ ను టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం శనివారం హైడ్రా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎపి రాజకీయ వ్యవహారాల గురించి వారు చర్చించుకుంటున్నారు. రంగనాథ్ ఉమ్మడి రాష్ట్రంలో మార్కాపురం డియస్పీ గా పనిచేసి సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు.

## దాడి లో గాయపడిన బాధితులకు ఎమ్మెల్యే తాటిపర్తి పరామర్శ



అగ్ని న్యూస్,పుల్లలచెరువు (ఆగస్టు17): మండలంలోని సిద్దినపాలెం గ్రామంలో టీడీపీ వారిచేతులో గాయపడి యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న భార్యాభర్తలు బత్తుల ఆంజనేయులు,బత్తుల జ్యోతి లను యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎయంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి,మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పరామర్శించారు.




## శ్రావణి హాస్పిటల్లో 24 గంటల పాటు వైద్య సేవలు బంద్

### - నిందితులను కఠినంగా శిక్షించాలని కొవ్వొత్తులతో నిరసన

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు17):పట్టణంలోని శ్రావణి హాస్పిటల్ నందు శనివారం ఉదయం 6 గంటల నుండి 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపినట్లుగా ఆ వైద్యశాల అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ తెలిపారు. పశ్చిమ బెంగాల్లోని ఆర్జి కర్ మెడికల్ కాలేజీలో మహిళ జూనియర్ డాక్టర్ పై జరిగిన హత్యకు నిరసనగా ఐఎంఏ పిలుపు మేరకు బంద్ కు సంఘీభావం తెలుపుతూ మహిళా జూనియర్ డాక్టర్కు న్యాయం చేకూరే విధంగా బందును పాటించామన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకు రక్షణ లేకపోవడం శోచనీయమని, పశ్చిమ బెంగాల్లో మహిళపై సామూహికంగా అతి కిరాతకంగా దాడి చేసి హత్యకు గురిచేసిన వారిని ప్రభుత్వం వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో విధులు నిర్వహించి సేద తీరేందుకు వెళ్లిన మహిళా జూనియర్ డాక్టర్ పై ఆగంతకులు దుర్మార్గమైన చర్యకు పాల్పడి యాదృచ్ఛికంగా ప్రాణాలు కోల్పోయిన మహిళ జూనియర్ డాక్టర్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం వైద్యులకు రక్షణ వలయాన్ని గట్టి చట్టాల తో భద్రత కల్పించాలని కోరారు.

## అన్నా క్యాంటీన్ కు విరాళం



### - ఎమ్మెల్యే ముత్తుములకు అందించిన కండక్టర్ శంకర్ నాయుడు

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 17):రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేదల ఆకలి తీర్చాలని ఈ నెల 15న అన్న క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని పిలుపు నిచ్చారు. దానిలో భాగంగా గిద్దలూరు పట్టణంలో ఆగస్టు 31న ప్రారంభించబోయే అన్న క్యాంటీన్ కు రాచర్ల మండలానికి చెందిన సామాజిక కార్యకర్త శంకర్ నాయుడు శనివారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి 20వేల రూపాయలు వారి కార్యాలయంలో అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే కార్యక్రమానికి 20వేల రూపాయలు విరాళం అందించి ఆ గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం కావటం గొప్ప విషయమని శంకర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు, అమ్మ ఆశ్రమం నిర్వాహకురాలు తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## డొక్కా సీతమ్మ స్ఫూర్తి తో అన్నదానం అభినందనీయం

- నూకసాని బాలాజీ




అగ్ని న్యూస్,ఒంగోలు ( ఆగస్టు17): డొక్కా సీతమ్మ సర్కిల్ నందు జనసేన అధికార ప్రతినిధి జడ బాల నాగేంద్ర నిర్వహించే అన్నదాన కార్యక్రమం 30 రోజులు పూర్తి అయిన సందర్భంగా ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ ముఖ్య అతిథులుగా హాజతయ్యారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమని ఇలాంటి గొప్ప కార్యక్రమాలు ఇంకా ముందు ముందు మరిన్ని చేయాలని జనసేన పార్టీ నాయకులు ఇక్కడ బాల నాగేందర్ ని ఆయన అభినందించారు.

## ఆలయ ప్రతిష్ట లో పాల్గొన్న ఇమ్మడి కాశీనాథ్



అగ్ని న్యూస్,మార్కాపురం ( ఆగస్టు17): మండలంలోని అమ్మవారి పల్లి గ్రామం నందు పోలేరమ్మ రాములవారి దేవాలయాల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవానికి, మార్కాపురం పట్టణం నందు బిజెపి నాయకులు పి.వి.క్రిష్ణారావు నూతన గృహ ప్రవేశానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికిజనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, శివ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన విద్యా కమిటీ చైర్మన్



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు15): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని బెస్తవారిపేట మండల టీడీపీ నాయకులు పూనూరు భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, ఖాజీపురం గ్రామ యంపియూపి స్కూల్ చైర్మన్, వైస్ చైర్మన్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపురం ఎంపియుపి స్కూల్ కమిటీ చైర్మన్ పూనూరు లింగేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ యటగిరి ఆంజనేయులు ఖాజీపురం ఫీల్డ్ అసిస్టెంట్ చలమల హర్షవర్ధన్ రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు పాల్గోన్నారు.

## ధ్వంసమైన బొప్పాయి పంట ను పరిశీలించిన ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (ఆగస్టు 17) : తెదేపా వర్గీయులు ధ్వంసం చేసిన బొప్పాయి పంటను యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం పరిశీలించారు. మండలంలోని గురిజేపల్లె గ్రామంలో వైఎస్ఆర్సిపి కి చెందిన నలుగురు నాయకుల బొప్పాయి మొక్కలను తెదేపా వర్గీయులు నాశనం చేశారు... సుమారు 7 ఎకరాలలో వెయ్యి మొక్కలను నాశనం చేశారు. విషయం తెలుసుకున్న ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ బాధితుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న నాయకుడు ఇస్తున్న భరోసా వల్లనే గడిచిన రెండు నెలలుగాతెదేపా వర్గీయులు నాయకులు కార్యకర్తలపై దాడులు తీవ్రత అయ్యాయని అన్నారు. ఎన్నికలలో వైఎస్ఆర్సిపి నాయకులు సంపూర్ణ కృషివల్లని తన గెలుపు సాధ్యమైంది అన్నారు. ఆ కసితోనే నియోజకవర్గంలోని ఐదు మండలాలలో కొందరు తెదేపా వర్గీయులు ఇటువంటి అరాచక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. రాజకీయాలను సోదర భావంతో తీసుకోవాలని అలా కాక ఘర్షణలకు పాల్పడటం దాడులు నిర్వహించడం పంటలను నాశనం చేయడం ఇది ఎక్కడి అరాచక ఆటవిక పద్ధతులు అని ఆగ్రహం వ్యక్తం చేశారు... నియోజకవర్గ ప్రజలకు తాను ఎన్నడు బాసటగా ఉంటానని ఈ విషయమే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు సైతం చేసినట్లు ఆయన అన్నారు.జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ ,జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి,సోషల్ మీడియా జబీబుల్లా,మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి పల్స్ సర్వే నిర్వహించండి

- అత్యవసర సమావేశం నిర్వహించిన ఎంపిడిఓ నరసింహులు
- సచివాలయ సిబ్బంది సహకరించలేదంటున్న పంచాయతీ కార్యదర్శులు
- సహకరించని సిబ్బందికి మెమోలు తప్పవన్న ఎంపీడిఓ నరసింహులు





అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగష్టు 17) : మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నరసింహులు అత్యవసర సమావేశం నిర్వహించారు. జలజీవన్ మిషన్ సర్వే జిల్లాలో లాస్ట్ స్థానంలో తర్లుపాడు మండలం ఉందని నిన్న కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన సమావేశం లో జిల్లా కలెక్టర్ తెలిపారని పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమావేశం లో ఎంపిడిఓ నరసింహులు తెలియజేసారు. డిప్యూటీ సి యమ్ పవన్ కళ్యాణ్ జలజీవన్ మిషన్ సర్వే పై పదే పదే అధికారులను సూచిస్తున్నారని ఈ నెల ఆగస్టు 19 కి పూర్తి సర్వే సబ్మిట్ చేయాలనీ తెలిపారు. మండలం లో 10 శాతం కూడా కాలేదని ఆగస్టు 19 నాటికి 100 శాతం పూర్తి కాకపోతే ఉన్నతాధికారులు సీరియస్ యాక్షన్ ఉంటుందని తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్, మహిళా కానిస్టేబుల్స్, సర్వేయర్లు సిబ్బంది సహకరించటం లేదని ఎంపిడిఓ నరసింహులు దృష్టికి తీసుకెళ్లారు. ఎవరైతే సహకరించని సిబ్బంది ఉంటారో వారిని తమ దృష్టికి తీసుకొస్తే మెమో జారిచేస్తానని అన్నారు. అనంతరం పంచాయతీలో పలు అభివృద్ధిపై తీర్మాణాలు చేయాలని అన్నారు. ఈ వర్షాకాలంలో సైడ్ కాలవలలో ముడుగునూరు నిలబడి దోమలు అధికంగా ప్రజలు రోగాల బారిన పడకుండా ఫాగింగు, ఆయిల్ బాల్స్ వంటి చర్యలు పంచాయతీ కార్యదర్శిలను సూచించారు. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తర్లుపాడు మండలానికి అభివృద్ధి పనుల కోసం మూడు కోట్ల 25 లక్షల నిధులు మంజూరు అయ్యాయని, పంచాయతీలో కావలసిన అభివృద్ధి పనులకు తీర్మానాలు గ్రామసభలు నిర్వహించి పంచాయతీ తీర్మానము మండల స్థాయిలో మండల తీర్మానాలు అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు మాట్లాడుతూ అభివృద్ధి పనులకు తర్లుపాడు మండలానికి రెండు కోట్ల 60 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని అభివృద్ధి పనుల కోసం పంచాయతీ తీర్మానము మండల స్థాయిలో మండల తీర్మానాలు చేయాలని అన్నారు. ఈసీ ఎన్ ఆర్ జి ఎస్ పనులు హార్టికల్చర్ సంబంధించిన 150 పనులు శాంక్షన్ అయ్యాయని వాటికి సంబంధించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని టెక్నికల్ అసిస్టెంట్లకు ఫీల్డ్ ఆఫీసర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బుర్రి వెంకటేశ్వర్లు, ఈపిఓఆర్డి బాలకృష్ణ,తర్లు పాడు మండల పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ బాబు, గీత, పద్మ శిరీష, శివ,గోపి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ కు లక్ష నూట పదహార్లు విరాళం అందజేత



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు17):పట్టణంలోని అన్న క్యాంటీన్ కు దాతలు విరాళాలు అందచేస్తూ తమ వంతు సహకారం అందిస్తున్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని రాచర్ల మండలం గుడిమెట్ట పంచాయతీలోని కొత్తపల్లె గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి రెడ్డి శ్రీరామాంజనేయ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గిద్దలూరు పట్టణంలో పేదల ఆకలి తీర్చేందుకు ఆగష్టు 31 వ తేదీన పునః ప్రారంభం కానున్న అన్న క్యాంటీన్ అభివృద్ధి కోసం తన వంతు సహకారంగా రూ. 100116 చెక్కును ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి అందచేశారు. అన్న క్యాంటీన్ అభివృద్ధికి సహకారం అందించిన రిటైర్డ్ ఉద్యోగికి ఎమ్మెల్యే ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల, బెస్తవారిపేట మండల అధ్యక్షులు కటికే యోగానంద్, సొరెడ్డి మోహన్ రెడ్డి, గోపిరెడ్డి జీవన్ రెడ్డి, దూదేకుల సైదులు తదితరులు పాల్గోన్నారు.

# కంభం లో ప్రభుత్వ డాక్టర్ల సమ్మె



అగ్ని న్యూస్,కంభం(ఆగస్టు 17): కంభం పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు శనివారం కలకత్త లో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి చంపి వేసిన ఘటనను నిరసిస్తూ ప్రభుత్వ డాక్టర్లు సమ్మె నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి కందులాపురం సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం మానవహారం నిర్వహించి 24 గంటలు ఓపి సేవలు నిలిపివేశారు. అయితే ఎమర్జెన్సీ క్యాజువాలిటీ సర్వీసులను మినహాయింపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్ వీలర్ ఢీకొని వ్యక్తికి గాయాలు



అగ్నిన్యూస్,గిద్దలూరు( ఆగస్టు17):మండలంలోని గిద్దలూరు - అమరావతి రోడ్ లోని కొత్తపట్నం రెస్టారెంట్ సమీపంలో బైకును, ఫోర్ వీలర్ వాహనం ఢీకొట్టింది. దీంతో బైక్ పై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలవడంతో 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ప్రశాంతంగా ముగిసిన విద్యా కమిటీ ఎన్నికలు

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల,(ఆగస్టు 17): మండల పరిధిలో ఇటీవల జరిగిన విద్యా కమిటీ ఎన్నికలలో మండల పరిధిలో నాలుగు పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా పడడం జరిగింది.అందులో భాగంగా తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు శనివారం ప్రభుత్వం నిర్ణయించడంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలను నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో జరిగిన ఎన్నికలలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉత్కంఠ గా సాగిన ఈ ఎన్నికలలో వైసీపీ బలపరిచిన సింగా నాగభూషణం గెలుపొందడం జరిగింది. పరిశీలకులుగా రామచంద్ర కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహంతు నాయక్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎల్ అనూష ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు స్థానిక పోలీసు వారు పగడ్బందీ చర్యలు చేపట్టడం జరిగింది.అదేవిధంగా మండలంలోని చిన్న దోర్నాల, చిలక చర్ల, చెంచుకుంట గ్రామాలలో ఎన్నికలు నిర్వహించగా చిలక చర్ల గ్రామంలో నాలుగు తరగతులకు కోరం ఏర్పడగా సభ్యులను ఎన్నుకున్నారు. ఒక తరగతికి కోరం లేనందున ఎన్నికలు వాయిదా వేయడం జరిగిందని విద్యాశాఖ అధికారి ఎం మస్తాన్ నాయక్ తెలిపారు.ఈ ఎన్నికలలో వివిధ గ్రామాల నుండి విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ప్రత్యేకంగా భద్రతా చర్యలు స్థానిక ఎస్సై అంకమ్మరావు ఆధ్వర్యంలో శాంతిభద్రతల సమస్య లేకుండా ఎన్నికలు నిర్వహించారు.







# మహిళా ప్రయాణికురాలిపై బస్టాండ్ లోని షాప్ వ్యక్తి దాడి

## - పట్టించుకోని ఆర్టిసి అధికారులు
## - చర్యలు తీసుకుంటామన్న డీఎం

అగ్ని న్యూస్,పొదిలి (ఆగస్టు17): ఆర్టిసి బస్టాండ్లోలోని రిజర్వేషన్ కౌంటర్ వద్ద ఒక మహిళా ప్రయాణికురాలు సిటు రిజర్వేషన్ కొసం వచ్చింది.ప్రక్కనే ఉన్న బిస్కట్స్, షాపు, ప్లాటంఫాం పై చిప్స్, వాటర్ బాటిల్స్ అడ్డంగా పెట్టి ఉండటంతో రిజర్వేషన్ కొసం వచ్చిన మహిళ బ్యాగ్ తగిలి చిప్స్ ప్యాకెట్స్ క్రింద పడటంతో షాపులో ఉన్న నిర్వహకుడు మహిళ పట్ల దురుసగా ప్రవర్తించాడు. అంతటితో ఆగక మహిళపై దాడి చేయడంతో ముక్కుకు రక్త గాయం అయింది. అంత జరుగుతున్న ప్రక్కనే ఉన్న విచారణాకేంద్రం అధికారులు కుడా ప్రేక్షక పాత్ర పోషించేరేగాని మహిళను కాపాడాలని అని గాని కనీసం విచారించే పరిస్థితి కుడా చేయలేదని బాధిత మహిళా తెలిపింది.ప్రయాణికులు నడవలసిన ప్లాట్ ఫాం పై అడ్డదిడ్డంగా తమ వ్యాపారం కోసం వాడుకుంటు అటు ప్రయాణికులపై దాడి చేసే స్దాయికి రావడం ఏమిటని మహిళా ప్రశ్నించింది.ఆర్టిసి అధికారులు వ్యాపారస్తులతో కుమ్మక్కై కళ్ళున్న చూడలేక పోతున్నారని పలువురు అంటున్నారు.బాధిత మహిళా ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయబొతున్నట్లు తెలిపింది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మహిళా ప్రయాణికురాలిపై దాడి చేసిన వ్యక్తపై కఠిన చర్యలు తీసుకొని అక్రమంగా ప్లాట్ ఫాం పై వ్యాపారం చేస్తున్న షాపు లైసన్స్ రద్దు చేయాలని కొరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..డిఎం

ఈ ఘటనపై చర్యలు తీసుకుంటామని తెలిపిన డిపో మేనేజర్ సుందరరావు తెలిపారు.ఇంత జరుగుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరించిన అసిస్టెంట్ మేనేజర్, ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న కంట్రోలర్ పై చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ సుందరరావు తెలిపారు.



# వ్యవస్థలను నిర్వీర్యం చేయటం రాజకీయమా?..

**మొదటి పేజి తరువాయి**

సమంజసమా అంటూ ఆయన ప్రశ్నించారు. పుల్లలచెరువు మండలంలోని ముట్టుకుల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మెయింటినెన్స్ దర్శి ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఎలా ఇస్తారని ఆ కిటుకేదో నియోజకవర్గ ప్రజలకు తెలియజేయాలన్నారు.రీటెండర్లకు పిలవకుండా ఆర్థిక మూలాలు వెతుకుతూ అటువంటి వారికి పనులు అప్పగిస్తే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యపడుతుందా అని ఆయన అన్నారు. గత కొద్ది రోజుల క్రితం జరిగిన పాఠశాలల చైర్మన్ ఎంపికను 28 చోట్ల నిలిపివేసి ఉన్నారని అందుకు కారణం ఇక్కడ వైసిపి బలం అధికంగా ఉండటమే కారణం అన్నారు. నేడు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడి పోలీసులను బదిలీ చేయటం నియోజక వర్గంలో రాజకీయం పరాకాష్టకు చేరిందన్నారు. నియోజకవర్గంలో రాజకీయం ఎలా ఉందంటే అధికారులను ఇబ్బందులకు గురి చేస్తూ ఆయన తన సొంత కార్యాలయంలో మీటింగ్లు పెడుతూ అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు.అధికారులు సైతం ప్రోటోకాల్ ను మరువద్దని నాయకులు వస్తుంటారు, పోతుంటారు, భవిష్యత్తులో నాయకులు చేసే పొరపాట్ల వలన ఇబ్బందులు పడేది అధికారులు మాత్రమే అని సున్నితంగా హెచ్చరించారు. అధికారుల సైతం ఎవరికీ భయపడవలసిన అవసరం లేదని ప్రోటోకాల్ ప్రకారం బాధ్యతలు నిర్వహించాలని ప్రజలకు జవాబు దారీగా ఉండాలని కోరారు.ముఖ్యంగా పంచాయతీ నిధులు మంజూరు అయితే లెక్కలు కట్టి మరి ఎవరికి వారు డ్రా చేసుకుంటున్నారని అన్నారు. మేజర్ పంచాయతీలకు అందవలసిన స్థానికంగా ఉన్న కొన్ని ప్రాంతాల నాయకులు తమకు అనుకూలంగా ఏర్పాటు చేసుకుంటున్నారు అంటే నియోజకవర్గ అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని తెలియజేశారు. నియోజక వర్గంలోని టిడిపి సర్పంచులకు నేరుగా నిధులు మంజూరు చేసి వైసిపి సర్పంచులు ఉన్నచోట నీకింత నాకింత అన్న రీతిలో పంపకాలు చేసుకున్నారని అవి ఖర్చు పెట్టడానికా లేక నాయకుల జేబుల లోకా అంటూ ప్రశ్నించారు. కొద్దిరోజుల క్రితం గిరిజన తప్పులు జరిగితే అధికారులను మందలించవలసింది పోయి పార్టీని విమర్శించిన సమయంలోనే వారి నైజం తెలిసిందన్నారు..నియోజవర్గంలో సమస్యలు అధికంగా ఉన్నాయని విడుదలైన నిధుల మంజూరులో ఆర్థిక మూలాలు వెతకకుండా నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చుపెడితే తాము సైతం సహకరిస్తామని అలా కాక దుర్వినియోగం చేస్తే ప్రశ్నించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.. తాను క్రింది స్థాయి నుండి వచ్చిన వాడినని ఏ ఒక్కరి వద్ద రూపాయి తీసుకోకుండా నిలబడి గెలిచి శాసన సభ్యులుగా నియమితుడిని అయ్యానని ప్రోటోకాల్ తన కేమీ పెద్ద విషయం కాదన్నారు. నిజాన్ని నిర్భయంగా మాట్లాడే సత్తా ఉండబట్టే శాసనసభ్యునిగా ఎన్నికయ్యానని ఎవరినైనా ప్రశ్నించడానికి తాను ఎప్పుడు ప్రజల కోసం ముందుంటానని ఆయన అన్నారు. తనకు ఎవరు కలెక్షన్ ఏజెంట్లు లేరని న్యాయబద్ధంగానే నిలబడతానని తెలియజేస్తూ అధికారులు కూడా నైతిక విలువలతో ప్రజలకు జవాబుదారీగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ వారికి ఎటువంటి సమస్య వచ్చిన తాను ముందుంటానని ఎవరికి భయపడకుండా వారి బాధ్యతలు నిర్వహించాలని ఆయన కోరారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)